గాంధీ ఆశయ సాధనకు కృషి

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని మండల కేంద్రాలతోపాటు పలు పంచాయతీల్లో గాంధీ చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలేసి నివాళులర్పించారు. గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ విఠల్‌పాల్ గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కొండేటి వెంకటేశ్వరరావు, ఏఓ రామకృష్ణ, ఉపాధి పథక సిబ్బంది పాల్గొన్నారు. హనుమంతపురం సచివాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలు జరిపారు. గ్రామసభ నిర్వహించారు. వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎఫ్ఏ శొంఠి వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వీరంకిలాకులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

పామర్రులో..

పామర్రు: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నాగరాజు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో

మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివారావు, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, కొచ్చెర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కురుమద్దాలి గ్రామంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఐవీఎస్ మనోహర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమలలో జిల్లా కార్యదర్శి శీతాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పమిడిముక్కలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ విఠల్‌పాల్

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. తోట్లవల్లూరు వాసవీ ఆలయం వద్దగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వాసవీక్లబ్ జోనల్ చైర్మన్ తమ్మన ఉమామహేశ్వరరావు నివాళులర్పించారు. వాసవీ ఆలయ చైర్మన్ ఉదయ సూర్య సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శేష శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: పూజ్య బాపూజీ బోధనలు సర్వత్రా ఆచరణీయాలని సర్పంచ్ మెండా ఝాన్సీ, ఎండోమెంట్స్ కార్యనిర్వహణాధికారి కె.దివ్యశ్రీ అన్నారు. మండవల్లి గాంధీ సేవాశ్రమంలో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి, గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్తిబాబు, జి.బాలాజీ, జి.మురళి, గణేష్, కె.ప్రసాద్, బి.రంగారావు, అప్పారావు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

పామర్రు: గాంధీ ఆశయాలను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీడీఓ వై రామకృష్ణ పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీఓ పి.మల్లీశ్వరీ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఓ రమణబాబు, ఈవోపీఆర్డీ దూలం లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక గాంధీ మండపంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీకి నివాళులర్పించారు. అదే ఆవరణలోని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి, వేణుగోపాలరావు, సీతారామస్వామి, నందమూరి పద్మజ పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరాజబాబు, పట్టణ అధ్యక్షుడు అర్జున్, జిల్లా కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు. శ్రీకృష్ణ యాదవ సేవాసంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరికుమార్, సయ్యద్ గఫార్, అజయ్‌కుమార్, గోపి, రూప పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: సత్యాగ్రహం అనే ఆయుధంతో అనేక మంది గుండెలను జాతిపిత గాంధీ గెలుచుకున్నారని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కైకలూరు గాంధీబొమ్మ సెంటర్ ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి, కైకలూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి సమక్షంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జెడ్పీటీసీ కుర్రేళ్ల బేబీ, నాయకులు లక్ష్మీరాణి, విజయలక్ష్మీ, జానీ పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి గురుమూర్తి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ.గణేష్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుతంగా రాజ్యాలనే జయించవచ్చు

గుడ్లవల్లేరు: అహింస మార్గంలో శాంతియుతంగా ఉద్యమిస్తూనే రాజ్యాలనే జయించవచ్చని భావితరాలకు సందేశం అందించిన మార్గదర్శకుడు గాంధీ మహాత్ముడని జిల్లా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. బుధవారం ఆయన గుడ్లవల్లేరులో గాంధీవిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హై 5 యూత్ గౌరవాధ్యక్షురాలు కొల్లిపర అనసూయ, పార్థసారథి దంపతులు బస్టాండ్ సెంటర్‌లోని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగలూరులో ఏఎంసీ మాజీ డైరెక్టర్ మెరుగుమాల బాలు బాపూజీ విగ్రహానికి నివాళులర్పించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొడాలి సురేష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేశారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా తహసీల్దార్ వై. రంగారావు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.



గుడివాడలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు



కైకలూరులో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కామినేని



నందివాడలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



గుడ్లవల్లేరులో బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్ గవర్నర్ శేషగిరి



పెదపారుపూడిలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రంగారావు



పామర్రులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ జయంతి



తోట్లవల్లూరులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వరరావు, సుధాకర్



మండవల్లిలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ, ఎంపీడీఓ

క్లుప్తంగా

నిరుద్యోగ యువతకు ఉపాధి పనులు ఊతం



నిమ్మకూరు(పామర్రు): నిరుద్యోగ యువతకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఎంతగానో ఉపయుక్తం అవుతున్నాయని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని నిమ్మకూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వ్యవసాయ పనులను అనుసంధానం చేయాలన్నారు. దీని వలన రైతులకు కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం



గుడ్లవల్లేరు: యోగాతో ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక లయన్స్ సేవా భవన్‌లో యోగా శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ యోగా శిక్షణను యోగా మిత్ర కె.డి.ఎస్.వి.శ్రీనివాస్ ఇస్తున్నారు. ఆ కార్యక్రమ ఆర్గనైజర్ వై.పి.సి.ప్రసాద్, లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, కార్యదర్శి ఎం.పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహంకాళీ అమ్మవారి ఆలయానికి రూ.లక్ష విరాళం



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలంలోని కంఠంరాజు కొండూరులో వేంచేసియున్న శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానానికి దాత, గుడివాడ వాస్తవ్యులు కొమ్మినేని నిష్‌నాథ్ ఆదివారం రూ.1,00,000 అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి చినవెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి నిమిత్తం ఈ విరాళాన్ని ఖర్చు చేస్తామని తెలిపారు. అనంతరం కొమ్మినేని నిష్‌నాథ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

ముగిసిన షటిల్ టోర్నమెంట్

గుడివాడ టౌన్: స్థానిక ఏజీకే హైస్కూల్లో ఈవినింగ్ షట్లర్స్ ఆధ్వర్యంలో గత 11 రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల షటిల్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. కె. కోటేశ్వరరావు, జి. రమేష్‌లు జట్టు విన్నర్స్‌గాను, వి. మృత్యుంజయ, డి. చంద్రశేఖర్ జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంతఓ-1 ఐ.విజయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇది చక్కని వ్యాయామం అని పేర్కొన్నారు.

నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

గుడివాడ టౌన్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆయన నివాసంలో భీమేశ్వర స్వామి, వేంకటేశ్వరస్వామి తదితర దేవస్థానాల దేవీ శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానపత్రికలు, బ్రోచర్లను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఆలయ ఈఓ వేణుగోపాలరావు, అర్చకులు వేదాంతం అప్పలాచార్యులు పాల్గొన్నారు.

శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో..

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో గురువారం నుంచి ఈ నెల 12వ తేదీ వరకూ నిర్వహించే దసరా నవరాత్రులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా గురువారం ప్రారంభించనున్నట్లు ఆలయ ఈఓ ఆకుల కొండలరావు బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే రాముచే కలశస్థాపన వేద పండితులు చేయించనున్నారని పేర్కొన్నారు.



మహోత్సవ బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాము

పుల్లవ డ్రెయిన్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

కైకలూరు: పుల్లవ డ్రెయిన్ కారణంగా వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలు ముంపుబారిన పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆటపాక నుంచి అగ్రహారం దారిలో పుల్లవ డ్రెయిన్ వంతెన వద్ద పొక్లెయిన్‌తో కిక్కిస తొలగింపు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, కూటమి నాయకులు త్రినాథరాజు, విజయలక్ష్మీ, బాబీ, పూల రాజీ, శ్రీనివాసరావు, ప్రసాదరాజు పాల్గొన్నారు.

మన గ్రామాన్ని బాగు చేసుకుందాం

కైకలూరు: ప్రభుత్వ సాయం అందించేలోపు నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేసుకోడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం పేర్కొన్నారు. వరహాపట్నం ఇంటి వద్ద రహదారుల అభివృద్ధికి చిగురుకోట గ్రామానికి చెందిన ఫాదర్ యోహాను రూ.10,000, దుగ్గిరాల సామియేలు రూ.10,000, కైకలూరుకు చెందిన పూల రామచంద్రరావు(రాజీ) రూ.5,000 ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు అందించారు.

శక్తి స్వరూపిణి శ్యామలాంబ

- నేటి నుంచి దసరా మహోత్సవాలు
- ఒకే ప్రాంగణంలో మూడు శివాలయాలు

కైకలూరు: కైకలూరు శ్యామలాంబ అమ్మవారి దసరా మహోత్సవాలు ఈ నెల 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. అమ్మవారి చరిత్రను చూస్తే దాదాపు 400 సంవత్సరాల క్రితం ఆలయం కట్టినట్లు శాసనాలు చెబుతున్నాయి. ఒకే ప్రాంగణంలో మూడు శివాలయాలు శ్యామలాంబ ఆలయంలో మాత్రమే చూడగలం. శ్యామలాంబ దేవస్థాన దసరా వేడుకల్లో అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 3న బాలాత్రిపుర సుందరీదేవి, 4న ధనలక్ష్మీదేవి, 5న ధాన్యలక్ష్మీదేవి, 6న రాజరాజేశ్వరీదేవి, 7న కాశీ అన్నపూర్ణదేవీ, 8న గాయత్రీదేవీ, 9న సరస్వతీదేవీ, 10న దుర్గాదేవీ, 11న పార్వతీదేవీ, 12న మహిషాసురమర్దినిదేవీ, 13న పుష్పశయన అలంకారాల్లో అమ్మవారు కనిపించనున్నారు. ఉత్సవాల అనంతరం 17న వేద సభ, 21న అమ్మవారి గ్రామోత్సవం, 27న అఖండ అన్నసమారాధన నిర్వహించనున్నారు. భక్తులను అలరించడానికి ప్రతి రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దసరా మహోత్సవాలు అన్ని రోజులు లలితా సహస్రనామ పారాయణం, శ్రీమన్నారాయణగోష్ఠి జరగనుంది.



శ్యామలాంబ తల్లి



కైకలూరులో శ్యామలాంబ అమ్మవారి ఆలయం



దసరా మహోత్సవాల సందర్భంగా ఆకట్టుకుంటున్న అలంకరణ

స్వచ్ఛతా హీ సేవ గ్రామసభలు

మండవల్లి: మండలంలోని పంచాయతీల్లో బుధవారం స్వచ్ఛతా హీ సేవ గ్రామసభలు ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభల ముగిసిన సందర్భంగా అందరూ పరిశుభ్రత పాటించాలని, చెత్త సంపద కేంద్రాలను పూర్తిచేసి పంచాయతీలకు ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్ : గాంధీ జయంతి సందర్భంగా మండలంలో మంగళవారం అన్ని గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొని గ్రామస్వరాజ్యానికి గాంధీజీ చేసిన కృషిని వివరించారు.

నేటి నుంచి డోకిపర్రులో దేవీ నవరాత్రులు

గుడ్లవల్లేరు: డోకిపర్రులోని కొత్తపేట రామాలయం వద్ద దేవీ నవరాత్రులను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. నిత్యం తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి నిర్వహించే పూజలకు భక్తులందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

దరఖాస్తు చేసుకోండి

గుడ్లవల్లేరు: మండలంలోని విన్నకోట-4 అంగన్‌వాడీ సహాయకురాలు(ఆయా) పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎ.విజయ ఫ్లోరెన్స్ బుధవారం కోరారు. దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు స్థానికులై ఉండి, టెన్త్ పాసై, జూలై ఒకటో తేదీ 2024 నాటికి 21-35 వయసు ఉండాలని పేర్కొన్నారు.

గుడివాడ టౌన్‌లో..

గుడివాడ టౌన్: ఐసీడీఎస్ ప్రాజెక్ట్ గుడివాడ పరిధిలోని గుడివాడ అర్బన్, నందివాడ, గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ మండలాల్లో అంగన్‌వాడి కేంద్రాలలో అంగన్‌వాడి కార్యకర్తలు, అంగన్‌వాడీ సహాయకుల ఉద్యోగాల కోసం ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవలసిందిగా సీడీపీఓ విజయా ఫ్లొరెన్స్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తల ఉద్యోగాలకు 10వ తరగతి పాసై జూలై 1వ తేదీ నాటికి 21 నుంచి 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

రోడ్లను శుభ్రం చేసిన విద్యార్థులు

ముదినేపల్లి రూరల్: స్థానిక ఐటీఐ కళాశాల విద్యార్థులు గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ఆవరణను ప్రిన్సిపాల్ కూనపురెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో పరిశుభ్రం చేయడంతో పాటు స్థానిక గురజరోడ్డు, కళాశాలకు వచ్చే రహదారిని శుభ్రం చేశారు. అధ్యాపకులు చరిత, మను భీమరాజు, కృష్ణమోహన్, విజయదుర్గ, శివ పాల్గొన్నారు.

రైల్వే బోర్డు సభ్యుడిగా మేలిమి

ముదినేపల్లి రూరల్ : రైల్వేబోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సింగరాయపాలెంకు చెందిన మేలిమి లక్ష్మణరావు (చిట్టిబాబు) నియమితులయ్యారు. లక్ష్మణరావు బీజేపీ నాయకుడు కావడంతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

ఈ-వేస్ట్ సెంటర్ ఎంపిక హర్షణీయం

గుడ్లవల్లేరు: జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు గుడ్లవల్లేరు సచివాలయ పరిధిలో ఈ-వేస్ట్ సెంటర్ ఏర్పాటుకు ఎంపిక చేయటం హర్షణీయమని మండల పరిషత్ ఏఓ ఇమ్రాన్ తెలిపారు. బుధవారం ఈ-వేస్ట్ సెంటర్‌కు సంబంధించిన మెటీరియల్‌ను డిజిటల్ అసిస్టెంట్‌కు అందజేశారు. గ్రామ కార్యదర్శి నరసింహారావు, మాజీ సర్పంచ్ బాలాజీ పాల్గొన్నారు.

అన్నదానం

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవా భవన్‌లో పేదలకు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వల్లభనేని సుబ్బారావు, జానకమ్మ స్మారకార్థం నిర్వహించినట్లు లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్స్ కార్యదర్శి ఎం.పెరుమాళ్లు, కోశాధికారి కల్యాణపు నవాబు, లయన్స్ ప్రతినిధులు సుబ్బారావు, రవికుమార్ పాల్గొన్నారు.

బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

నందివాడ: మండలంలోని లక్ష్మీనరసింహపురం గ్రామానికి చెందిన సాత్విక్ అదృశ్యంపై పోలీస్‌స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాస్ గాలింపు చర్యలు చేపట్టారు. తప్పిపోయిన సాత్విక్‌ను కనుగొని బుధవారం తల్లిదండ్రులకు అప్పగించారు.

లాల్ బహదూర్‌శాస్త్రికి ఘన నివాళి

పామర్రు: మానవత సేవాసంస్థ అధ్యక్షుడు పామర్తి వెంకటనారాయణ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి శీతాలప్రసాద్, రీజియన్ చైర్మన్ పీఎంఎస్‌ప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక నాయీ బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాస్త్రి విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు దాలిపర్తి ప్రసాద్, ఏసుబాబు పాల్గొన్నారు.

గీత కార్మికులకు న్యాయం చేయాలి

నిడుమోలు(మొవ్వ): కల్లుగీత కార్మికుల గురించి ఆలోచించే మనసును సీఎం చంద్రబాబుకు ప్రసాదించి, తమకు న్యాయం చేయాలని గీత కార్మికులు, నాయకులు ఓ వినతిపత్రాన్ని మొవ్వ మండలం నిడుమోలులో గాంధీ చిత్రపటానికి సమర్పించారు. కల్లుగీత కార్మిక సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ గీత కార్మికుల జీవనోపాధి మెరుగుపడేటట్లు పాలసీ రూపొందించాలని డిమాండ్ చేశారు. నాయకులు పామర్తి శ్రీను, ఉప్పలపు వెంకటాద్రి, కొనకల్ల రాంబాబు, జంపాన పోతురాజు, మురాల అచ్చేశ్వరరావు, మధు, నాగరాజు, నాగకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తోట్లవల్లూరు: బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పాములలంకలో బుధవారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ భరత్‌కుమార్ 300 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాతా సూరిబాబు, కార్యదర్శి మట్టా రాజేష్, మండల శాఖ అధ్యక్షుడు రాయల్, కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత

పమిడిముక్కల: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణ తెలిపారు. ఐలూరు నుంచి మచిలీపట్నానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న పెడన మండలం కాకర్లపూడికి చెందిన పరసా వాకాలయ్య, బందర్ మండలం బుద్దాలపాలెంకు చెందిన కాగిత నాగరాజుకు చెందిన రెండు ట్రాక్టర్‌లను కూడేరు అడ్డరోడ్డు పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

గుడివాడ టౌన్: మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం యూటీఎఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్యాగ్రహాలను నిర్వహించారు. దీనిని ప్రారంభించిన నాగేశ్వరరావు తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు ఆర్‌సీపీ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.